17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,1 ఫిబ్రవరి 2024

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు ఘనస్వాగతం

- నన్నయ్య స్నాతకోత్సవాలకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్
- తొలిసారి జిల్లా పర్యటనకు విచ్చేసిన గవర్నర్‌కి స్వాగతం పలికిన కలక్టర్, ఎస్పీ, జేసీ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం 13, 14 %డ% 15 స్నాతకోత్సవాలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రపదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గారికి డైట్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నందు జిల్లా కలెక్టర్ కే. మాధవీలత, ఇతర అధికారులు బుధవారం మధ్యాహ్నం గైట్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. తొలిసారి జిల్లా పర్యటనకు విచ్చేసిన గౌరవ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గారికి పుష్ప గుచ్చాలు అందించిన స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీ లత, జిల్లా ఎస్పీ పి. జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, వైస్ ఛాన్సెలర్ ప్రో. కే. పద్మరాజు, ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, ఇతర అధికారులు, గైట్ కళాశాల ప్రతినిదులు, తదితరులు ఘన స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం స్నాతకోత్సవంలో పాల్గొనడానికి గవర్నర్ రాజమహేంద్రవరం నగరంలోని నన్నయ్య యూనివర్సిటీ అతిథి గృహానికి చేరుకున్నారు.

ఘనంగా జెఎన్టీయుకె పదవ

స్నాతకోత్సవం

- రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షతన స్నాతకోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా మాజీ నేవీ రియర్ అడ్మిరల్ ఎస్.వెంకట శేషాచారి
- టిసిఎస్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్&సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్నకి గౌరవ డాక్టరేట్

కాకినాడ,మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె పదవ స్నాతకోత్సవం బుధవారం ఉదయం యూనివర్శిటీ అలూమ్ని ఆడిటోరియంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ మరియు యూనివర్శిటీ కులపతి శ్రీ ఎస్.అబ్దుల్ నజీర్ గారి అధ్యక్షతన జరిగిన ఈ స్నాతకోత్సవ వేడుకలకు మాజీ నేవీ రియర్ అడ్మిరల్ శ్రీ ఎస్.వెంకట శేషాచారి ముఖ్యఅతిథిగా విచ్చేయగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్ & సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న కి గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. స్నాతకోత్సవంలో ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి(ఏపిఎస్‌సిహెచ్ఇ)ఛైర్మన్ ప్రొ.కె.హేమ చంద్రారెడ్డి,డైరెక్టర్‌లు,జెఎన్‌టియుకెకళాశాలలప్రిన్సిపాల్స్ వేదికనలంక రించారు. గవర్నర్ & కులపతి ఎస్.అబ్దుల్ నజీర్ పిహెచ్‌డి అవార్డు గ్రహీతలు,బంగారుపతకాలుసాధించినవిద్యార్థులను ప్రత్యేకంగా అభినం దించారు. జెఎన్‌టియుకె న్యాక్ ఏ+ గ్రేడ్, యుసిఇకె ఎన్‌బిఏ గుర్తింపు సాధించినందుకు యూనివర్శిటీ అధికారులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వివేకానంద మాటలను సభికులకు గుర్తు చేశారు. ఒక ఆలోచనను స్వీకరించి, ఆ ఆలోచనను తమ జీవితంగా చేసుకోవాలని, దాని గురించే ఎల్లప్పుడూ ఆలోచిస్తూ కలలు కంటూ లక్ష్యాన్ని సాధించాలన్నారు. అలాగే వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని సాధించడంలో దేశంలోనియువతకు మార్గనిర్దేశం చేసే బాధ్యత విశ్వవిద్యాలయాలపై ఉందన్నారు. తమను తాము విశ్వసించాలని, తమ జ్ఞానం, సామర్థ్యాలపై అత్యంత విశ్వాసం చూపాలని సూచించారు. ఉన్నత విద్య విద్యార్థులకు నైతిక మరియు రాజ్యాంగ విలువలు, సామాజిక శాస్త్రాలు, కళలు, మానవీయ శాస్త్రాలు, భాషలు, ఉత్సుకత, శాస్త్రీయ స్వభావం, సృజనాత్మకత, సేవాస్ఫూర్తి, సాంకేతికత అధ్యయనం చేసేలా రూపొందించాలని కోరారు.ముఖ్యఅతిథి ఎస్.వెంకట శేషాచారి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలను ఒడిసిపట్టాలని, ఎప్పటికప్పుడు విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ముందుకు దూసుకువెళ్లాలని కోరారు. జ్ఞానం వివేకాన్ని పెంపొందించాలని, ఉద్యోగాలకై ఆశించక వ్యవస్థాపకులుగా మారాలని సూచించారు. ముఖ్యంగా ఫైనాన్స్, లాజిస్టిక్స్ మరియు మానవ వనరుల నిర్వహణ, విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించే పరిశ్రమల కోసం ఆర్&డి ప్రాజెక్ట్‌లను ప్రోత్సహించాలని ఆయన కోరారు. నేడు భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని మరియు భవిష్యత్తులో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు కృషి చేస్తుందన్నారు. దక్షిణ చైనా సముద్రంలోని పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్‌ల వివాదం, ఇజ్రాయిల్-హమాస్‌ల వివాదం కొనసాగే అవకాశం ఉన్నందున మన దేశ తయారీ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ఇది గొప్ప అవకాశం అన్నారు. భారత నావికా దళం స్వయంప్రతిపత్తికి గొప్ప ప్రతిపాదకమని ఉద్బోధించారు. భవిష్యత్తులో యువకులు రీసెర్చ్ & డెవలప్‌మెంట్ సహాయంతో భారత నావికా దళం యొక్క అభివృద్ధి కోసం యుద్ధ నౌకల రూపకల్పనలో ముఖ్య భూమిక పోషించాలని కోరారు.ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ జెఎన్‌టియుకె యూనివర్శిటీ 3.45 స్కోర్‌తో న్యాక్ ఏ+ గ్రేడ్ పొందిందని సగర్వంగా సభకు తెలియజేశారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపి) 2020 ప్రకారం ఆర్-23 సిలబస్‌ను రూపకల్పన చేశామన్నారు. స్వీయ అభ్యాస సామర్థ్యాన్ని మెరుగుపర్చడం కోసం మరిన్ని ఆన్‌లైన్‌కోర్సులనుప్రారంభించబోతున్నామన్నారు. జెఎన్‌టియుకె లో ఓపెన్&డిస్టెన్స్ లెర్నింగ్ (ఓడిఎల్) మరియు ఆన్‌లైన్ ప్రోగ్రామ్‌లను ప్రారంభిస్తున్నామని, ఏఐ&ఎంఎల్ (ఆన్‌లైన్), ఎంబిఏ (ఓడిఎల్) రెండు సంవత్సరాల ప్రోగ్రామ్‌నురూపొందించడానికిఅవసరమైన సాంకేతికత ను సిద్ధం చేస్తున్నామన్నారు. జెఎన్‌టియుకె క్రీడా విభాగానికి సంబంధిం చి 400మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాన్ (8లేన్లు) కేంద్ర ప్రభుత్వం రూ.9.50కోట్లు మంజూరు చేసిందని, దీనికి మ్యాచింగ్ గ్రాంట్‌గా యూనివర్శిటీ నుండి రూ.4.05కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. జెఎన్‌టియుకెలో గత విద్యా సంవత్సరం నుండి ద్వైవార్షికంగా న్యూస్ లెటర్‌ను జెఎన్‌టియుకె టైమ్స్ పేరుతో ప్రారంభించామని, రెండవ సంచిన జనవరి 1వ తేదీన విడుదల చేశామన్నారు. జెఎన్‌టియుకెలో పరిధిలోని 22 ఇంజనీరింగ్ మరియు ఫార్మశీ కళాశాలలు 2023-2024 విద్యా సంవత్సరం నుండి స్వయం ప్రతిపత్తి పొందాయి. యుసిఇకె చరిత్రలో మొట్టమొదటిసారిగా సిఎస్ఈ మరియు ఈసిఈ విభాగాలకు చెందిన నలుగురు విద్యార్థులు బహుళజాతి కంపెనీలలో మెరుగైన ప్యాకేజీలతో నియామకాలు పొందారు. యుసిఇకె ఈసిఈ విభాగం నుండి ఒక విద్యార్థి సివిల్స్ మెయిన్స్‌లో అర్హత సాధించి ఇంటర్వ్యూకు సిద్ధమవుతున్నారన్నారు. జెఎన్‌టియుకె యూనివర్శిటీ ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు మ్యాథమెటిక్స్ విభాగాలలో విద్యను ప్రోత్సహించడానికి వినూత్నమైన కోర్సులను అందించేందుకుతగినచర్యలు చేపడుతున్నా మన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపిఎస్‌సిహెచ్ఇ) ఛైర్మన్ ప్రొ.కె.హేమచంద్రారెడ్డి, ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు, గవర్నర్ మరియు ఛాన్సలర్ ఎస్.అబ్దుల్ నజీర్ ని శాలువాతో సత్కరించి మెమెంటోను బహూకరించారు. అత్యంత వైభవంగా జరిగిన జెఎన్‌టియుకె 10వ స్నాతకోత్సవ వేడుకలకు రెక్టార్ ప్రొ.కెవి.రమణ వందన సమర్పణ గావించారు.పదవ స్నాతకోత్సవంలో 64మందికి పిహెచ్‌డి అవార్డులు, 21 మందికి బంగారు పతకాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె పాలక మండలి సభ్యులు, రెక్టార్ ప్రొ.కె.వి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు,డైరెక్టర్‌లు,స్పెషల్‌ఆఫీసర్లు, మాజీ ఉపకులపతులు, జెఎన్‌టియుకె కళాశాలల ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, విద్యావేత్తలు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, ప్రొఫెసర్‌లు, విభాగాధిపతులు, టీచింగ్&నాన్‌టీచింగ్‌సిబ్బంది, అనుబంధకళాశాలల ప్రిన్సిపాల్స్,పిహెచ్‌డి అవార్డు గ్రహీతలు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాలో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రతిభ

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి పసుపులేటి మహాలక్ష్మి ఆడుదాం ఆంధ్రా బ్యాడ్మింటన్ పోటీల మహిళల భాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ క్రీడా విభాగం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి బంగారు పతకాన్ని సాధించింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచ ంద్రపురం నియోజకవర్గం స్థాయి మహిళల బ్యాడ్మింటన్ పోటీలు ఈనెల 24 నుండి 27 వరకు జరిగాయి. ఈ పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాల బీకాం విద్యార్థి పసుపులేటి మహాలక్ష్మి రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మహాలక్ష్మిని అభినందించి మాట్లాడుతూ విద్యార్థులచదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు.జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో రాణించి, రాష్ట్ర స్థాయిలో విజయం సాధించాలని అన్నారు. మహాలక్ష్మిని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, బిసిడి ఇ కోఆర్డినేటర్ టి తేజేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పిఓ ఎల్ దివాకరరావు, పి.డి ఉదయ భాస్కరరావు, బిసిడిఇకాలేజ్ అంబాసిడర్స్ ఎం కళ్యాణ్, ఏ మేఘన, విద్యార్థులు అభినందించారు.

అంకంపాలెంలో నాలుగో విడత ఆసరా కార్యక్రమం

- పాల్గొన్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి, ఎంపీ అనురాధ

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : 'నియోజకవర్గంలో 6,333 గ్రూపులలో 63,333 మందికి డ్వాక్రా మహిళలకు వై.యస్.ఆర్.ఆసరా కార్యక్రమం ద్వారా డ్వాక్రా రుణమాఫీ, 219.60 కోట్ల రూపాయలు మన పిల్లలకు అమ్మ వడి, విద్యా దీవెన వసతి దీవెన లాంటి కార్యక్రమాలతో ప్రతీ ఒక్కరికి లబ్ధి చేకూరింద'ని ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి, ఎంపీ అనురాధలు అన్నారు.కొత్తపేట నియోజకవర్గంలో 17,000 వేల మందికి ఆడపడుచులకు ఇండ్ల స్థలాలు ఒక తమ్ముడిలా అన్నలా మీకు స్థలం చూపించి రవిక, గాజులు, పసుపు కుంకుమతో పట్టాలు అందజేశాం అని, జగనన్న మాట ఇచ్చినట్టు మీ డ్వాక్రా రుణమాఫీ చేసారని, పెన్షన్ కూడా రూ.3,000 చేసి అవ్వా, తాతలకు అండగా నిలిచాం అన్నారు. వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి గతంలో ఎన్నడూ జరగలేదని, అది నిజం కాదు అని ప్రతిపక్షాలవారు నిరూపించాలని సవాల్ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 17,000 పైగా ఇండ్ల స్థలాలు అందించిన ఘనత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండా అన్నపూర్ణ, జడ్పిటిసి బోసం సాయిబాబా, ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, నాయకులు గారపాటి గంగారం చౌదరి, ఎంపీడీవో నాతి బుజ్జి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చే పార్టీని గెలిపించండి - దొరబాబు

- రూ.1.36 కోట్లతో ఆసరా పంపిణీ

సామర్లకోట, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏ పార్టీ నెరవేరిస్తుందో ఆపార్టీని ప్రజలు గెలిపించాలని వైఎస్ఆర్‌సీపీ పెద్దాపురం నియోజక వర్గ ఇంచార్జీ దవులూరి దొరబాబు అన్నారు. సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలోని 1864 మంది డ్వాక్రా మహిళలకు రూ. 1,36,75,827 లు వైఎస్ఆర్ ఆసరా పథకం క్రింద చెక్కులు పంపిణీ కార్యక్రమం స్థానిక తోట గోపాల కృష్ణ హై స్కూల్ గ్రౌండ్ లో బుధవారం చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ జె రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఇంచార్జి దొరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్నో పార్టీల నాయకులు వచ్చి ఏవేవో వాగ్దానాలు చేస్తారాన్నారు. ఎన్నికల తరువాత వాటిని మరచిపోయి ప్రజలకు దూరంగావుతారన్నారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మాటమీద నిలబడే వ్యక్తిగా అన్ని హామీలు నెరవేర్చి మరోసారి ప్రజల సహకారన్ని కోరుతున్నారన్నారు. అలాంటి మాటమీద నిలబడే నాయకుని మరోమారు ముఖ్యమంత్రి ని చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. సిఎం జగన్ ప్రతినిధిగా పెద్దాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుండగా తనను మీరంతా ఆశీర్వదించి గెలిపించాలని దొరబాబు కోరారు. ఈ సందర్భంగా మహిళలకు ఆసరా పథకం చెక్కును అందజేశారు. అనంతరం మహిళా లబ్ధిదారుల ఆధ్వర్యంలో సిఎంజగన్ చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, గోకిన సునేత్రాదేవి, రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు, అందరు కౌన్సిలర్ లు, సచివాలయాల సిబ్బంది, పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

రంగులు మారుతున్న

రామచంద్రపురం రాజకీయం

- ఒకే దెబ్బకు రెండు పిట్టలు
- వైసిపికి చుక్కలు చూపించే యత్నం
- తెరపైకి రేవు శ్రీను



కాకినాడ,మేజర్‌న్యూస్‌ప్రతినిధి : రామచంద్రపురం రాజకీయం రంగులు మారుతోంది. వైసీపీని కోలుకోలేని దెబ్బ కొట్టే విధంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి లోకేష్ పావులు కదుపుతున్నారు. ఆది నుంచి రామచంద్రపురంలో అయితే పిల్లి బోస్, కాదంటే తోట త్రిమూర్తులు వీరిదే హవా నడుస్తోంది. తెలుగుదేశం పార్టీ గతంలో రామచంద్రపురంనుంచి బీసీలకు టికెట్ ఇచ్చినప్పుడు ఓటమి చెందింది. కాపు సామాజికవర్గానికి చెందిన తోట త్రిమూర్తులు పార్టీ నుంచి గెలిచారు.తోట త్రిమూర్తులు వైసీపీలోకి వెళ్లిన తర్వాత ఈనియోజకవర్గంలో టిడిపికి బలమైన అభ్యర్థిదొరకలేదు.ఈనేపథ్యంలో ప్రస్తుతంరామ చంద్రపురానికి స్థానికేతరుడైన కొత్తపేటకు చెందిన రెడ్డి సుబ్రహ్మణ్యంను ఇన్చార్జిగా నియమించారు. ఆయనకు నియోజవర్గంలో అసమ్మతిఅధికంగా ఉంది. దీనికి తోడు స్థానికేతరుడు అన్న ముద్ర ఉంది.పైగా బీసీ సామాజికవర్గంకు చెందిన ఆయనకు టికెట్‌ఇస్తే ఓటమి ఖాయమనిటిడిపివర్గాలు బహి రంగంగా చెబుతున్నాయి. అదే సామాజికవర్గానికి చెందినపిల్లి బోసు కుమారుడు వైపు వీరంతా వెళ్లిపోతారని నివేదికలు కూడా అందాయి.ఈ నియోజకవర్గంలో 53 వేలకాపుల ఓట్లు ఉంటే బీసీలంతా కలిపి 50 వేలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. మరోపక్క వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి వేణును రాజమండ్రి రూరల్ కు పంపి అక్కడ అభ్యర్థిగా ఎంపీ బోసు కుమారుడు చిన్నబాబుకు టికెట్ ఇచ్చింది. ఇక్కడే తోట త్రిమూర్తులు తనదైన రాజకీయం మొదలుపెట్టారు. పిల్లి బోసు కుమారుడుకు టికెట్ ఇస్తే ఆయన గెలిచినా, గెలవకపోయినా వచ్చేసారి తాను లేదా తన కుమారుడు తిరిగి రామచంద్రపురంలో జెండా పాతేయవచ్చు అన్న టార్గెట్ తో ఉన్నారు. ఇవన్నీ పరిగణలోకి తీసుకున్న తెలుగుదేశం పార్టీ జనసేనకి కాకుండా రామచంద్రపురం టికెట్ టిడిపి తీసుకునేవిధంగాచర్చలుజరుపుతోం ది. రామచంద్రపురం జనసేన ఇన్చార్జిగా పోలిశెట్టి చంద్రశేఖర్ ఉన్నారు. ఆయనకు పోటీగా అదే సామాజికవర్గానికి చెందిన కాకినాడ రూరల్ నేత చిక్కాల దొరబాబును తీసుకువచ్చారు. దొరబాబు కాకినాడ నుంచి రోజూ అప్ అండ్ డౌన్ చేస్తున్నారు.అదేవిధంగా రెడ్డి సుబ్రమణ్యం కొత్తపేట నుంచి వచ్చి వెళ్తున్నారు. దాదాపు మూడు దశాబ్దాలపాటు తోట త్రిమూర్తులు వెనక ఉండి మొత్తం రాజకీయం నడిపిన రేవు శ్రీను (పప్పుల మసేను వెంకన్న) ను టిడిపిలో చేర్చుకునేందుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే రేవు శ్రీను చంద్రబాబును కలిశారు. ఫిబ్రవరి2లేదా 4 తేదీల్లో ఆయన ముహూర్తం పెట్టుకుంటున్నారు. రెండో తేదీ చంద్రబాబు బిజీగా ఉన్నందున నాలుగో తేదీన పార్టీలో చేరవచ్చునని చెబుతున్నారు. నియోజకవర్గ పరిధిలోని సర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, ఇలా మొత్తం కేడర్‌తో ఆయన పార్టీ కండువావేసుకునేందుకు సిద్ధపడ్డారు. చంద్రబాబు కూడా రేవు శ్రీనుఅభ్యర్థిత్వాన్ని సీరియస్‌గా పరిగణలోకితీసుకుంటున్నారు.రేవు శ్రీను టిడిపిలో చేరితే తోట త్రిమూర్తులుకు చెక్ పెట్టినట్లే.రా కదలిరా సభలో మండపేటలోతోట త్రిమూర్తులుపై చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈసారి ఆయనను పార్టీలోకి రానివ్వను, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి చేరి రౌడీయిజం చేస్తున్నాడంటూ ఆరోపించారు. ఇలాంటి నేపథ్యంలో ఆయనకు కుడిభుజంగా ఉండి వ్యవహారాలు నడిపిన రేవు శ్రీనును పార్టీలో తీసుకుంటే త్రిమూర్తులు రాజకీయ వ్యవహారాలకు చెక్ పెట్టినట్లే. ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా బోసు కుమారుడికి బలమైన అభ్యర్థిగా రేవు శ్రీను అనే నివేదికలు పంపాయి. రేవు శ్రీను అభ్యర్థిత్వం ముందు జనసేనకు చెందిన పోలిశెట్టి చంద్రశేఖర్, అదేవిధంగా చిక్కల దొరబాబు కూడా దిగదుడుపేఅని ఆ పార్టీ వర్గాలు కూడా అంగీకరి స్తున్నాయి.

రాజకీయ ఉద్దండుడిగా అవసరమైతే అర్థబలం, అంగబలం ఉపయోగించి ఎన్నికలలో చక్రం తిప్పే రేవు శ్రీను ముందు బోసు కుమారుడు బలహీనంగా ఉంటాడని కూడా ప్రచారం జరుగుతోంది.

రేవు శ్రీను టిడిపిలోకి చేరితే తనకు కొంత ఇబ్బంది వస్తుందన్న నేపథ్యంలో తోట త్రిమూర్తులు తన అనుచరులు ఎవరూ రేవు శ్రీను వెంట వెళ్ళకుండా కట్టడి చేస్తున్నట్లు సమాచారం.ఈనేపథ్యంలోపవన్ కళ్యాణ్, చంద్రబాబు నేటి నుంచి సమావేశం అవుతున్నారు.ఈ రెండురోజుల్లో నియోజవర్గాలు ఏపార్టీకి ఎన్నిఅన్నవిఖరారు అవుతాయి.ఈనేపథ్యంలో రామచంద్రపురంని టిడిపి ఖాతాలో తీసుకుని అక్కడ అసమ్మతి ఎదుర్కొంటున్న స్థానికేతరుడు రెడ్డి సుబ్రహ్మణ్యాన్ని తప్పించి రేవు శ్రీనుకు టికెట్ ఇవ్వడం ద్వారా తోట త్రిమూర్తులుకు గట్టి ఎదురుదెబ్బ కొట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. అదేవిధంగా రామచంద్రపురం నియోజవర్గంలో మైనారిటీలుగా ఉన్న కమ్మ, బ్రాహ్మణ, వైశ్య సామాజికవర్గం కూడా రేవు శ్రీనుకు మద్దతిస్తోంది. దీంతో టిడిపి అభ్యర్థిగా రేవు శ్రీను తెరపైకి రానున్నారు.

జగన్ పెత్తందారి పాలనలో ప్రజలు నష్టపోతున్నారు

- కరపత్రం ఆవిష్కరణలో "ఆదిరెడ్డి"

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్ పెత్తందారిపాలనలో ప్రజలంతా నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. "పెత్తందారి పాలనలో నష్టపోయిన ప్రజలు" అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ సభ్యులు, రాజమహేంద్రవరం పార్లమెంట్ సాధికార కమిటీ కన్వీనర్‌వెలమదుర్గాప్రసాదరావు రూపొందించిన కరపత్రాన్ని తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఏ విధంగా సంక్షేమం లభించింది, వారు ఏవిధంగా అభివృద్ధి చెందారో, అలాగే జగన్ పాలనలోప్రజలుఏవిధంగా నష్టపోతు న్నారో ఈ కరపత్రంలో వివరించారని తెలిపారు. అన్న క్యాంటిన్లు తీసేయడం వల్ల లక్షలాది మంది పేదలు ఆకలితో అలమటించే దుస్థితి నెలకొందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత అనేక మార్లు విద్యుత్ ఛార్జీలు పెంచేసి ఆ భారాన్ని పరోక్షంలో పేద ప్రజలపై మోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు.

రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘతన జగన్‌కు దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు నష్టపోకుండా ఉండాలంటే తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమిని బలపరచి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ సభ్యులు, రాజమహేంద్రవరం పార్లమెంట్ సాధికార కమిటీ కన్వీనర్ వెలమ దుర్గా ప్రసాదరావు మాట్లాడుతూ "పెత్తందారి పాలనలో నష్టపోయిన ప్రజలు" అనే నినాదంలో మొత్తం 10 వేల కరపత్రాలు ముద్రించినట్టు తెలిపారు. వాటినిమొత్తంపార్లమెంట్ నియోజకవర్గం లోని అన్ని నియోజకవర్గాల్లోని ప్రజలకు పంపిణీ చేస్తామన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి రాజమండ్రికి చెందిన సున్నం లక్ష్మణరావు, సునీత దంపతులు రూ.51,116 వేలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణరాజు, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి చోరీ



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆత్రేయపురం మండలం ర్యాలీ బుల్లియరేకు చెందిన ఒక ఇంట్లోనివారు స్థానికంగా జరిగిన ఆసరా మీటింగ్‌కి వెళ్లారు ఇంతలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిలోకి చొరబడి బంగారం, వెండి, నగదు దోచుకెళ్లిపోయారు. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఇంటి యజమాని చొల్లంగి బంగారయ్య పొలం వెళ్ళిపోగా భార్య మంగ, కోడలు దుర్గ డ్వాక్రా మీటింగ్‌కు వెళ్లారు. వాళ్లు వచ్చి చూసుకునేసరికి బీరువా తెరిచి ఉండడం, అందులో ఉన్న 25 వేలు నగదు, మూడు కాసుల బంగారం, 20 తులాల వెండి చోరీకి గురవడం గమనించి లబోదిబోమన్నారు. దీనిపై బంగారయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సంఘటన ప్రాంతాన్ని పోలీసులు క్లూస్ టీం చేరుకుని వివరాలు సేకరించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.వై. కిరణ్ కుమార్ తెలిపారు.

ఘనంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రీడలు

- ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్, ఎంపి, క్రీడా అంబాసిడర్లు
- బ్యాట్ పట్టి ఆకట్టుకున్న కలక్టర్, జేసీ, మునిసిపల్ కమిషనర్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : నేటి ఆధునిక కాలంలో యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని , తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల్ని ప్రోత్సహించడం చాలా ముఖ్యం అని కలక్టర్ కే. మాధవీలత, ఎంపి మార్గనీ భరత్ రామ్ లు పేర్కొన్నారు.స్థానిక ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రీడలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ డా కె మాధవి లత మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక కాలంలో యువత కు శారీరక శ్రమ తగ్గి మొబైల్ ఫోన్లు వంటి వాటిపై ఎక్కువగా దృష్టి సారించడం జరుగుతోందని అన్నారు. శారీరక శ్రమ తగ్గి ఉబకాయం వంటి ఆరోగ్య సమస్యలు చిన్నప్పటి నుండి వస్తున్నాయి తెలిపారు . నేటి ఆధునిక కాలంలో యువత ప్రతి ఒక్కరూ చురుకుగా క్రీడల్లో పాల్గొనాలని కోరారు. ఆరోగ్యం కాపాడుకుంటూ క్రీడల్లో కూడా మంచి ప్రావీణ్యం పొందే విధంగా శిక్షణ పొందాలని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. యువతలో ఎక్కువగా క్రీడా స్ఫూర్తిని కలిగించే విధంగా ప్రభుత్వం ముందడుగు లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటువంటి చక్కటి ఆలోచన చేశారన్నారు. యువతీ యువకులు పెద్ద ఎత్తున క్రీడల్లో పాల్గొనడం శుభ పరణామమని అన్నారు. తల్లి తండ్రులు, స్కూల్ యాజమాన్యాలు పిల్లల్లో ఆసక్తి నీ గమనించి ప్రతి ఒక్కరు సహకరించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో భాగంగా ప్రపంచ స్థాయి ఛాంపియన్‌లు వై.లలితాదేవి, ఐశ్వర్య, పి శివాజీ, ఎం.లక్ష్మి, కె.రాజేష్, జి భవానిలను జిల్లా కలెక్టర్, ఎంపి చేతుల మీదుగా సన్మానం చేసి సత్కరించారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతోందని పార్లమెంట్ సభ్యులు మార్గనీ భరత్ రామ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ వారి దిశానిర్దేశనం మేరకు జిల్లా అధికారులు సమిష్టిగా పనిచేసి క్రీడా పోటీలను ఇప్పటి వరకు నిర్వహించి, జిల్ల స్థాయి పోటీలకు ఈరొజు శ్రీకారంచుట్టామన్నారు యువత ఎందు లోనూ తక్కువ కాదని, క్రీడల్లోవారి ప్రతిభను వెలికి తీసేందుకు ఇదొక అద్భుతమైన అవకాశం అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న క్రీడల్లో ఆమేరకు ఫలితాలు సాధించలేకపోతున్నామని పేర్కొన్నారు. చైనాతో జనాభా సమానంగా ఉన్నా పతకాలు సాధించడంలో చాలా వెనుకబడి ఉన్నామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్‌రెడ్డి యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సాహం అందించే ప్రయత్నం లో ఆడుదాం ఆంధ్రా ఒక చక్కటి ఆలోచన అని భరత్ పేర్కొన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతు, రాష్ట్రంలో మొట్ట మొదటగా యువతలో క్రీడా ప్రతిభను గుర్తించేందుకు ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీ యమని అన్నారు. ఇది ఒక మంచి వేదిక అని , అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మునిసిపల్ కమిషనర్ కే. దినేష్ కుమార్ మాట్లాడుతూ, సచివాలయ స్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకు క్రీడల్లో యువత పాల్గొని విజయవంతం చేశారన్నారు. రానున్న రోజుల్లో వీరే రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉందని, వారికి ఆసక్తి ఉన్న రంగంలో మరింతగా ప్రతిభను మెరుగు పరుచుకోవానికి ఒక చక్కటి అవకాశం అన్నారు.అనంతరం కోకో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ క్రీడా కోర్టులను ప్రారంభించి, క్రీడా పోటీలను ఆరంభించారు. .తొలుతకార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్,రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యులు, మున్సిపల్ కమిషనర్, జిల్లా జాయింట్ కలెక్టర్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

వైసిపి నేత దౌర్జన్యం

- ఆలస్యంగా వెలుగులోకి సంఘటన
- రాజీ యత్నాలు

యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్: ఉప్పాడ కొత్తపల్లి మండలం ఉప్పాడలో ఓ వైసీపీ నాయకుడు ఫిషరీస్ అధికారిపై దౌర్జన్యానికి పాల్పడ్డాడు. రొయ్యల చెరువులకు ప్రభుత్వం మంజూరు చేసే విద్యుత్ సబ్సిడీ మంజూరు కాకపోవడంపై కోపోద్రిక్తుడైన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, ఆయన అనుచరులు ఉప్పాడ ఫిషరీష్ అసిస్టెంట్ చాగంటి పరశురాముడు పై దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఫిషరీష్ అధికారులు సోమవారం కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. తమ రొయ్యల చెరువులకు కరెంటు రాయితీ ఎందుకు మంజూరు కాలేదని చిన్నారావు వారిని ప్రశ్నించారు. 14 ఎకరాలు భూమి ఉందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పదెకరాల్లోపు ఉన్న చెరువులకే రాయితీ వస్తుందని మత్స్యశాఖ అధికారులు చెప్పగా, రాయితీ రాకపోవడానికి ఫిషరీస్ అసిస్టెంట్ చాగంటి పరశురామ్ కారణమని భావించిన చిన్నారావు అతడిని దుర్భాషలాడుతూ కాలర్ పట్టుకుని దౌర్జన్యంగా లాక్కెళ్లాడు. వైసీపీ నాయకుడి అనుచరులు అసిస్టెంట్‌పై పీడిగుద్దులు కురిపించి, దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఈ విషయం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నం చేసినవారిని వెళ్ళనీయలేదు. ఈ వ్యవహారం అర్ధరాత్రి వరకు జరిగింది. ఈ విషయంపై యు.కొత్తపల్లి ఎస్ఐ స్వామినాయుడుని అడుగగా ఫిర్యాదు అందలేదన్నారు. ఫిషరీస్ జిల్లా అధికారి సత్యనారాయణ వచ్చి చూసి వెళ్లిపోయారు. దీంతో సచివాలయ ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధితుడు తనపై జరిగిన దాడిని సెల్ఫీ వీడియో ద్వారా బయటపెట్టాడు. దీంతో వైసీపీ నేతలు రాజీ చేసుకోవాలంటూ మంగళవారం నుంచి బాధితుని పై ఒత్తిడి తేవడం విశేషం. బహిరంగంగా కొట్టిన ఫోటోలు, వీడియోలు ఉన్నా పోలీసులు ఫిర్యాదు రాలేదంటూ తప్పించుకునే ధోరణిలో అధికార పార్టీ కొమ్ము కాస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

కొనసాగుతున్న సెర్ఫ్ ఉద్యోగుల సమ్మె

రంపచోడవరం, మేజర్‌న్యూస్ : రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట సెర్ఫ్ (వెలుగు) ఉద్యోగుల నిరవధిక సమ్మె కొనసాగుతోంది. 5వ రోజు బుధవారం సెర్ఫ్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. సెర్ఫ్ సంస్థలో పనిచేస్తున్న ఎల్-1 నుండి ఎల్-5, సపోర్టింగ్ స్టాఫ్, యం.ఎస్.సి.సి.లు జనవరి 23వ తేదీ నుండి రాష్ట్రంలో ఉన్న సిబ్బంది అందరూ రెగ్యులర్ చేయమని సమ్మె చేయడం జరుగుతుంది.

అలాగే ఐటిడిఎ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో వెలుగు సిబ్బంది, డిపియంలు, జెఎసి నాయకులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో నాతి బుజ్జికి సత్కారం

ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : ఆత్రేయపురం మండలంలోని విధి నిర్వహణలో ఎన్నో సేవలందించి వేరొక జిల్లాకు బదిలీ కాబడిన ఎంపిడిఓ నాతి బుజ్జిని ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి, ఎంపీ చింతా అనురాధ, ఎంపీపీ కొండా అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయిబాబా, మండల పార్టీ కన్వీనర్ కనుమూరు శ్రీనివాసరాజు, ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, సర్పంచులు పాల నాగేశ్వరరావు, గాదిరాజు రామకృష్ణంరాజు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆమె మండలానికి అందించిన సేవలను కొనియాడారు.

జిల్లా బాల పరిరక్షణ అధికారి అధ్వర్యంలో అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక కాకినాడ అచ్చంపేట జంక్షన్ నందు జిల్లా బాల పరిరక్షణ విభాగం, జిల్లా బాల పరిరక్షణ అదికారి సి.హెచ్.వెంకటరావు అధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి కె.ప్రవీణ మాట్లాడుతూ గుడారాలు వేసుకుని నివసిస్తున్న వారుయొక్క పిల్లలు భిక్షాటనలోను మరియు వీధి బాలలు గాను గమనించడం జరిగినది అని అలా చేయడం చట్ట రీత్యా శిక్షార్హమైనది అని, అదేవిధంగా భిక్షాటనలోను వీధి బాలలు గాను వుంటూ బాలలు ఈజీ మనీకి అలవాటు పడి భవిష్యత్తులో వారు సంఘ విద్రోహశక్తులు గా మరే అవకాశం వుంది అని కావున బాలబాలికలు అందరూ గవర్నమెంట్ వారు పెట్టిన సంక్షేమ పధకాలు పొందుతూ అంగన్‌వాడిలోనూ మరియు స్కూల్ నందు జాయిన్ అయ్యి చక్కగా చదువుకోవాలి అని, అలా కాకుండా వీధి బాలలుగాను మరియు భిక్షాటన చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు ఆట పాటలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లీగల్ ఆఫీసర్ ఎం.సుధాకర్, చైల్డ్ లైన్ 1098 కో ఆర్డినేటర్ బి.శ్రీనివాస్, సోషల్ వర్కర్ కె.శ్రీనివాసరావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధితోనే కుటుంబ సంక్షేమం

- వైఎస్ఆర్ ఆసరాలో ఎమ్మెల్యే ద్వారంపూడి
- పాల్గొన్న ఎమ్మెల్సీ, కౌడ చైర్‌పర్సన్, కమిషనర్, మాజీ మేయర్

కాకినాడ,మేజర్‌న్యూస్ : మహిళలు అభివృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం అన్ని రంగాల్లోను ప్రగతి సాధించగలదని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. అందువల్లే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం కాకినాడలోని మూడు ప్రాంతాల్లో వేడుకగా సాగింది. స్థానిక వార్డురోడ్డు, గాంధీనగర్ పార్కు, చీడీలపొర ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమాలకు నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు అధ్యక్షత వహించారు. వైఎస్ఆర్ ఆసరాకు సంబంధించిన మెగా చెక్‌ను ఎమ్మెల్యే ద్వారంపూడి విడుదల చేశారు. సీఎం జగన్ చిత్రపటానికి ఆర్‌పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యుల సమక్షంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ కాకినాడలో పేదలకు కేటాయించిన 31వేల ఇళ్ళ స్థలాల పట్టాలను మహిళల పేరుతోనే ఇచ్చామన్నారు. వీటితోపాటు మరెన్నో సంక్షేమ పథకాలను మహిళలకు అందేలా సీఎం జగన్ తీసుకున్న నిర్ణయంతో ఎన్నో పేద కుటుంబాల్లో మహిళలకు మంచి గౌరవం దక్కిందన్నారు. కుటుంబ పోషణలో సైతం మహిళలు క్రియాశీలపాత్ర పోషించే స్థాయికి ఎదిగారన్నారు. అభివృద్ధి-సంక్షేమాన్ని కాంక్షించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరారు.

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా గడచిన నాలుగున్నరేళ్ళలో రూ.102 కోట్ల నగదును స్వయం సహాయక సంఘాల సభ్యుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందన్నారు. వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్ఆర్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎఎంసీ చైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, మైనార్టీ, బీసీసెల్ ప్రాంతీయ సమన్వయ కర్తలు అబ్దుల్‌బషీరుద్దీన్, అల్లిరాజబాబు, నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, సీఎంఎం డేగల వెంకటరాజు, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను తెలియజేయండి...

- ఎన్నికల వరకు ప్రతి ఒక్కరూ ప్రజల్లో ఉండాలి...
- గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు ముందుకెళ్లాలి...

జగ్గంపేట, మేజర్ న్యూస్ : స్థానిక రావులమ్మ నగర్ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో జగ్గంపేట మండలం క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కమిటీ ఇన్చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు శిక్షణా తరగతులు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి తెలియజేసి బాండ్ రూపంలో ఇప్పటికే చాలా వరకు వ్రాసి ఇవ్వటం జరిగిందని, మిగిలిన గ్రామాలలో పూర్తిస్థాయిలో ఇవ్వవలసియున్నదని దీనిపై ప్రత్యేక శద్ధచూపాలని దిశా నిర్దేశం చేశారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఇంటికి వెళ్లి మహాశక్తి పథకాలు తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు, ఇంటింటికీ మంచినీరు పథకం, మహిళలకు ఉచిత బస్సు, అదేవిధంగా యువగళంనిధి ద్వారా నిరుద్యోగ భృతి ఏడాదికి మూడు వేల రూపాయలు అందించే వివరాలను, అన్నదాత పథకం కింద రైతులకు ఏడాదికి ఇచ్చే 20వేల రూపాయలను ప్రతి ఇంటికి తెలియజేసి తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించే విధంగా ప్రతి ఒక్క కుటుంబాన్ని అభ్యర్థించాలని క్లస్టర్ ఇన్ ఛార్జ్ లకు, యూనిట్ ఇన్ ఛార్జ్ లకు, బూత్ కన్వీనర్లకు తెలియజేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా బీసీ చట్టాన్ని రూపొందించి బీసీలకు ప్రత్యేక చట్టం ద్వారా తెదేపా ప్రభుత్వం బీసీలకు అండగా నిలబడుతుందని తెలియజేసే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. రాబోయేది తెలుగుదేశం జనసేన సంకీర్ణ ప్రభుత్వమేనని ప్రతీ ఒక్కరూ సమిష్టిగా కృషి చేస్తేనే ఫలితం దక్కుతుందని అదేవిధంగా ఎవరెవరు పార్టీకి విశేషంగా కృషి చేస్తున్నారో వాళ్ళందరినీ గుర్తించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఫైనల్ ఓటర్ లిస్టును ప్రతి ఒక్కరికి అందజేయడం జరిగిందని అందులో దొంగ ఓట్లను, శాశ్వత వలస ఓట్లను, మరణించిన వారి ఓట్లను, పెళ్లి అయిన వారి ఓట్లను, డబుల్ ఎంట్రీ ఓట్లను ప్రత్యేకంగా గుర్తించి పార్టీకార్యాలయానికి తెలియజేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు సూచించారు. అనంతరం అబ్జర్వర్ బొజ్జ సాంబశివ వీర వెంకట సత్యనారాయణ, జి. శివ, సాంబశివరావు, "బాబు ష్యూరిటీ...భవిష్యత్ గ్యారంటీ" కుటుంబ సాధికారిక సభ్యుడు, ఓటర్ జాబితపై పూర్తి స్థాయిలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, బస్వా చిన్న బాబు, దాపర్తి సీతారామయ్య క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లు, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవార్డు పాస్ అయిన వారి బ్యాంకు ఖాతాల్లోకి సొమ్ములు- సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్: ఏజెన్సీలోని జాతీయ రహదారి కిరువైపులా రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పట్టా భూములు, దుకాణాలు కోల్పోయిన బాధితుల్లో అవార్డు పాసైన వారి బ్యాంకు ఖాతాల్లోకి త్వరలోనే సొమ్ములు జమ చేయడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పోలింగ్ బూత్ కేంద్రాలు, జడ్డంగి పిహెచ్సిని ఆయన పరిశీలించారు. అనంతరం బూత్ లెవెల్ అధికారులు, సెక్టార్ అధికారులతో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హైవే పక్కన భూములు కోల్పోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిజిటల్ సైనింగ్ మార్పు చేయడం జరిగిందని అవార్డు పాస్ అవని బాధితులకు వీఆర్వోల ద్వారా సర్వే చేసి సప్లమెంటరీ అవార్డు పాస్ చేసి భూ రక్షా పోర్టల్ ద్వారా నగదు జమ చేయడం జరుగుతుందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో 11 మండలాలకు గాను ఎనిమిది మండలాలు పర్యటించి పోలింగ్ బూత్లను పరిశీలించడం జరిగిందన్నారు. మారేడుమిల్లి లో పోలింగ్ బూత్ కు రోడ్డు సదుపాయం లేదని దానిపై ఆలోచన చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. పోలింగ్ బూత్ల వద్ద దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ కొరకు ర్యాంపు, వీల్ చైర్ సదుపాయం, విద్యుత్ సదుపాయం, ఫర్నిచర్, డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్ ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. మౌలిక సదుపాయాలు లేని పోలింగ్ బూత్ల వద్ద పాఠశాలల్లో నాడు నేడు గ్రాంట్ బదిలీ చేసి త్వరితగతిన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రాజవొమ్మంగి పీహెచ్సీ ని సి హెచ్ సి గా మార్పు చేయాలని, మెరుగైన వైద్యం కోసం కాకినాడ, ఏలేశ్వరం వెళ్లాల్సి వస్తుందని, హాస్పటల్లో పరికరాలు, గైనకాలజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ అందుబాటులో లేక మార్గం మధ్యలోనేమాతా శిశు మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. తాసిల్దార్ వై వి సుబ్రహ్మణ్యం ఆచారి, డిప్యూటీ తాసిల్దార్ అల్లి సత్యనారాయణ, ఎంపీడీవో ఎం.విజయ రంగారావు, ఏవో రమేష్ నాయుడు, ఎంఈఓ సూరయ్య రెడ్డి,సెక్టార్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు ఉన్నారు.

బిష్ణు ప్రసాద్ రావా 115వ జయంతి సందర్భంగా ఆర్‌సిపిఐ నివాళి

కాకినాడ, మేజర్ న్యూస్ : తొలి తరం కమ్యూనిస్టు, భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపిఐ) నేత బిష్ణు ప్రసాద్ రావా 115 వ జయంతి సందర్భంగా, కాకినాడ కార్యాలయంలో పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ మాట్లాడుతూ భారతదేశం 15 ఆగస్ట్ 1947న స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పుడు, కామ్రేడ్ బిష్ణు ప్రసాద్ రావా తన సహచరులతో కలిసి తమ చేతుల్లో నల్లజెండాలతో "యే ఆజాదీ ఝూఠీ హై!" ("ఈ స్వేచ్ఛ ఒక నకిలీ") అని నినాదాలు చేశారని, సాధించిన స్వాతంత్ర్యం బ్రిటీష్ బూర్జువా మరియు భారతీయ బూర్జువాల మధ్య ఒక ఒప్పందం మాత్రమే, మునుపటి నుండి రెండవదానికి అధికారం బదిలీ మాత్రమే అన్నారన్నారు. రెవల్యూషనరీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌సిపిఐ)కి ఈ రెండింటి మధ్య ఒప్పందం గురించి తెలుసు, భారతీయ బూర్జువా ద్రోహం భారతీయ ప్రజానీకాన్ని తమ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుందని బిష్ణు ప్రసాద్ రావా, పార్టీలోని ఇతర సహచరులతో కలిసి, భారతీయ బూర్జువాలచే మోసపోవడానికి తమను తాము అనుమతించలేదు మరియు స్వాతంత్ర్యం నకిలీదని ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆర్‌సిపిఐ భారతదేశ నిజమైన స్వాతంత్ర్యం కోసం వారి హక్కుల కోసం పోరాడుతుందని, కామ్రేడ్ బిష్ణు ప్రసాద్ రావా స్ఫూర్తితో ముందుకు కొనసాగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.నాగ మణి, కాకినాడ జిల్లా కార్యదర్శి డి.నారాయణమూర్తి, సహాయ కార్యదర్శి మంగ, బి.పద్మావతి, బొత్స యేసు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉత్తర్వుల అమలులో నిర్లక్ష్యం

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాలు బుట్టదాఖలు
- శాఖ ఏర్పాటు చేసిన నాటి నుండీ నేటివరకూ ఒకే శాఖలో కొనసాగుతున్న వైనం

కాకినాడ, మేజర్ న్యూస్ : ఈ రాష్ట్రంలో ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా... కొన్ని శాఖలు ఉద్యోగులను బదిలీ చేయుటలో ముందుకు రావడం లేదు. ఇటీవల కాలంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎఫ్‌సిఐ, హెల్త్ మరియు వెటర్నరీ శాఖలు తప్ప మిగిలిన శాఖలు తప్పనిసరిగా బదిలీలు చెయ్యాలని చెప్పినా కొంతమంది ఉన్నతాధికారులు సదరు ఉత్తర్వులు ప్రక్కన పెడుతూ ఎన్నికల బదిలీల ఉత్తర్వులను అమలుపరచుటలో నిర్లక్ష్యం చూపుతున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఓ మంత్రి, ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకూ ఒకే శాఖలో కొనసాగుతున్నవారి శాఖల్లో మాత్రం నేటికీ ఏ ఒక్క బదిలీ ప్రక్రియ జరగకపోవడం రాష్ట్రవ్యాప్తంగా అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సదరు మంత్రి అధికారం క్రింద ఉన్న అన్ని శాఖలు అత్యంత డబ్బు చలామణి అయ్యే శాఖలు కావడం, అదే రీతిగా రానున్న ఎన్నికల్ల సమయంలో డబ్బు ప్రవాహం జరిగే ఆస్కారం ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఈ అంశంలో దృష్టి సారించాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు.

పలువురికి అనపర్తి ఎమ్మెల్యే సతీమణి పరామర్శ

పెదపూడి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెదపూడిలో ఇటీవల మృతి చెందిన, అనారోగ్యం పాలైన పలువురి వైకాపా నాయకుల కుటుంబాలను అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి సత్తి ఆదిలక్ష్మి పరామర్శించారు ఇటీవల ప్రమాదానికి గురై శస్త్రచికిత్స చేయించుకున్న విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి కోరుప్రోలు పరమహంస(కవి) ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని సత్తి ఆదిలక్ష్మి అడిగి తెలుసుకున్నారు.అనంతరం రైతు విభాగం మండల కన్వినర్ మార్ని వెంకటరావు తండ్రి వృధాప్యంతో మరణించడంతో ఆయన కుటుంబాన్ని, సతి వియోగం తో బాధ పడుతున్న టేకీ నాగు కుటుంబాన్ని ఆదిలక్ష్మి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సమ్మంగి దుర్గాప్రసాద్, గ్రామ కన్వినర్ మీసాల నాగరాజు, పందిరి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహనా కార్యక్రమం

దేవరపల్లి మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న అసెంబ్లీ జనరల్ ఎన్నికలలో ఈవీఎంల వినియోగంపై దేవరపల్లి సచివాలయం1వద్ద తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల ఓటు ఎలా వేయాలి ఈ వి యం ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ బివి మణికంఠ, కంప్యూటర్ ఆపరేటర్ బిఎంఎస్ కుమార్, వీఆర్వో సంతోష్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 8న విజయవాడలో మహా ధర్నా జయప్రదం చేయాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆశ వర్కర్స్‌కి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, సంక్షేమ పథకాల అమలు చేయాలని, 10లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలను కోరుతూ ఫిబ్రవరి 8వ తేదీన విజయవాడలో మహా ధర్నా నిర్వహించాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం డిఎం&హెచ్‌వో వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు నర్ల ఈశ్వరి చంద్రమళ్ళ పద్మ మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ చూస్తూ మాతా శిశు మరణాలు తగ్గించడంకోసం కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, సంక్షేమపథకాలు అమలు చేయాలని ఎన్నిసార్లు ప్రభుత్వానికి తెలియజేసినా ఆశ వర్కర్ల పట్ల నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం దారుణం అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయి, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆశ వర్కర్లకు 10,000 వేతనం ఇస్తున్నామని జబ్బలు చరుచుకుంటుంది కానీ సంక్షేమ పథకాలు వర్తించకుండా చేసి ఆశ వర్కర్లను దారుణంగా మోసం చేసింది అన్నారు. ఆశ వర్కర్లు కోవిడ్ కాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు అనేక సేవలు అందించారు, ఆశా వర్కర్ల కుటుంబాల్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వనిది కాదా అని సందర్భంగా ప్రశ్నించారు. వెంటనే ఆశా వర్కరల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వ సెలవులు మెడికల్ లీవులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ఏఎన్ఎం జిఎన్ఎమ్ ట్రైనింగ్ అయిన ఆశ వర్కర్లను ఏఎన్ఎం హెల్త్ సెక్రటరీల నియమాకాలలో వెయిటేజీ మార్కులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్డ్ అయినవారి మరియు మరణించినవారి కుటుంబాలకు అర్హులైనవారిని ఆశా వర్కర్లుగా తీసుకోవాలని, ప్రభుత్వమే మట్టి ఖర్చులు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. జిల్లావ్యాప్తంగాఉన్నఆశ వర్కర్లం దరూ ఫిబ్రవరి 8నజరిగే విజయవాడ మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ నరసింహ నాయక్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఆశా నాయకులు సూరాడ సీతారత్నం, మలకా నాగలక్ష్మి, చెక్కల వేణి, గమ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలు, అధికారుల సహకారంతో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

- జేసీ ప్రవీణ్ ఆదిత్య

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లా ప్రజలు, అధికారుల సహకారంతో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ (జేసీ) సీ.ప్రవీణ్ ఆదిత్య పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు పరిపాలన అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనను రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లా జేసీగా నియమించింది. ఈ నేపథ్యంలో ఆయన బుధవారం ఆయన కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, పౌరసరఫరాల సంస్థ డీఎం డి.పుష్పమణి, పశు సంవర్ధక శాఖ జేడీ ఎస్.సూర్యప్రకాశరావు, ఏడి సర్వే బి.లక్ష్మినారాయణ, కలెక్టరేట్ ఏవో జీఎస్ఎస్ శ్రీనివాసు, వివిధ విభాగాల అధిపతులు, పలువురు ఇతర అధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రతిభకు సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయి

- క్రికెట్ టీమ్‌ని అభినందించిన బోట్ యూనియన్ నాయకులు

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : ప్రతిభకు సహాయ సహకారాలు అందిస్తామని పాపికొండల బోట్ యూనియన్ నాయకులు మాదిరెడ్డి సత్తిబాబు, స్పష్టంచేశారు.బుధవారం వరరామచంద్రాపురం, మండల కేంద్రంలో ఆడుదాంఆంధ్ర కార్యక్రమంలోవడ్డిగూడెం, వరరామ చంద్రాపురం,టీమ్,పంచాయతీ స్థాయిలో,విజయంసాధించి, మండల, డివిజన్,నియోజకవర్గస్థాయిలో విజయం సాధించి వరరామ చంద్రాపురంలో తీరుగులేని టీమ్‌గా నిలిచింది.ఈ సందర్భంగా మండల బోట్ యూనియన్ నాయకులు మాదిరెడ్డి సత్తిబాబు, క్రికెట్ టీమ్‌ను అభినందించారు.శాలువాతో టీమ్ సబ్యులకు అభినందనలు తెలియజేశారు.10,000/-రూపాయల నగదు టీమ్ సబ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలోవిజయం సాధించి వరరామచంద్రాపురం మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి జిల్లాలో విజయం సాధించి, రాష్ట్ర స్థాయిలో ముందుకు వెళ్లాలని కోరారు.అలాగే ప్రభుత్వం కూడా క్రికెట్‌టీమ్ సబ్యులకు అండగాఉండాలని సూచించారు.ఈ అభినందన కార్యక్రమంలో బోట్ యూనియన్ నాయకులు ప్రెసిడెంట్ వాళ్ళరంగారెడ్డి,కొమ్మానిమోహన్ రావు ,పెందుర్తి సుదర్శన్ రావు, సూర్యప్రకాష్ రావు,ఆనంద రావు,కొత్త రామ్ మోహన్ రావు, తదితరులు అభినందనలు తెలియజేశారు.

మహిళా సేవలు అవసరం

కాకినాడ, మేజర్ న్యూస్ : వైశ్యా లేడీస్ అసోసియేషన్ 36వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక వైఎంవిఎ హాలులో ఘనంగా జరిగాయి. తొలుత వెత్సా నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వార్షికోత్సవాల కన్వీనర్ పాబోలు చిన్న పున్నయ్య మాట్లాడుతూ అయిదు రోజులపాటు నిర్వహించిన ఈ వార్షికోత్సవంలో నగర ప్రముఖులు పాల్గొన్నారన్నారు. వెత్సా నాగలక్ష్మి మాట్లాడుతూ సమాజ అవసరాలతో పాటు మహిళా సమస్యలు ఎప్పటికప్పుడు అవగాహన చేసుకుంటూ అవసరమైన సేవా కార్యక్రమాల ద్వారా చేయూత ఇవ్వడమే తమ సమాఖ్య ప్రధాన ఆశయమన్నారు. గత మూడున్నర దశాబ్దాలుగా విజయవంతంగా నిర్వహిస్తూ నగరాభివృద్ధితో పాటు మహిళాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందించారని, గత కమిటీల సేవలను వెత్సా నాగలక్ష్మి గుర్తు చేసారు. విజ్జరపు గంగరాజు, ఎల్ రామలక్ష్మి గంగాభవాని మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వివిఎన్ సత్యనారాయణ (ఆనంద్) సహాయ సహకారాలతో అయిదు రోజుల పాటు వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిర్వహించేందుకు పలు సబ్ కమిటీలు అందిస్తున్న సహకారాన్ని ఆమె ప్రస్తావించారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా చీరల పోటీలు, స్వీట్ మరియు హాట్ పోటీలు, ప్లాస్టిక్ బాటిల్స్ తయారి, తమలపాకులతో అలంకరణ పదార్థాల పోటీలు నిర్వహించి అనేక బహుమతులను అతిథుల చేతుల మీదుగా అందజేసారు. ముగింపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రగళ్భపాటి నాగమణి, గూడూరు సుమతిలు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షురాలు గుల్లపూడి ప్రియాంక, కార్యదర్శి బచ్చు హరిత, కోశాధికారి ముత్తా కనకదుర్గతో పాటు పురం రాంబాబు, పెద్ది రత్నాజి, దంగేటి ప్రసాద్, నేతి నాగేశ్వరరావు, దుర్గ సోముప్రసాద్, శ్రీకాకుళపు సాయిరామ్, డాక్టర్ బాదం బాలకృష్ణ, లింగమల్లు కృష్ణమూర్తి, వాడకట్టు సత్యకిషోర్‌తోపాటు వైఎంవిఎ, విఎల్ఎ సభ్యులు పాల్గొన్నారు.

37వ డివిజన్‌లో జనసేన 'మేము సిద్ధం'

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ గారి నాయకత్వంలో 37వ డివిజన్ పాతబస్ స్టాండ్ ప్రాంతంలో బలసాడి శ్రీను ఆధ్వర్యంలో బుధవారం మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇటీవల భీంలీలో సిద్ధం అంటూ సభ జరిపారనీ దానికి తాము కాకినాడ సిటి నుండీ స్పందిస్తూ ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, కాకినాడ సిటీ శాసనసభ్యుడు ద్వారంపూడిని దించేందుకు కాకినాడ ప్రజలు సిద్ధం అని తెలియచేస్తూ కార్యక్రమాలను రోజూ చేపడుతున్నామన్నారు. ఈవేళ కాకినాడలో అన్ని సామాజికవర్గాలు అన్ని ప్రాంతాలవాళ్ళు కూడా ద్వారంపూడిని దింపడానికి మేము సిద్ధం అని చెపుతున్నారన్నారు. ఈవేళ ఈ ప్రాంతంలో ఎంతోమంది మత్స్యకారులుగానీ యువకులుగానీ ఉద్యోగాలు లేక వలసలు వెళ్ళిపోయారన్నారు. ఈ అయిదు సంవత్సరాల కాలంలో ద్వారంపూడి నగరంలో ఎన్ని ఉద్యోగాలు, ఉపాధి కల్పించారో చెప్పాలన్నారు, ఎన్ని ఫాక్టరీలు పెట్టారో చెప్పాలన్నారు. మీ కార్యకర్తలకు కాకుండా వేరెవరికైనా కాంట్రాక్టులు వచ్చాయా చెప్పాలన్నారు. కాకినాడ నగరం నుండీ వలసలు పోకుండా ఏమైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. మీ అరాచకాలు, దౌర్జన్యాల కాలం అయిపోయిందనీ, కాకినాడ ప్రజలు మరియు తాము అందరం సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ అందరూ ఒకటే నినందిస్తున్నారనీ "మన ఊరు మన కాకినాడలోనే ఉపాధి కావాలి" అని అంటూ ఈ అయిదేళ్ళలో మీరు గానీ, మీ పార్టీ గానీ చేయని ఈ పనిని జనసేన పార్టీ 20 లక్షల ఉద్యోగాలు జనసౌభాగ్య పథకం ద్వారా ఔత్సాహికులతో తామే మరికొంతమందికి ఉపాధి ఇచ్చేలా ఆ బాధ్యత తీసుకుంటుందంటూ దానికి తామందరూ సిద్ధమే అని అంటూ నినాదాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా కార్యదర్శి అట్ల సత్యన్నారాయణ, బలసాడి సత్తిబాబు, మనోహర్లాల్ గుప్తా, ఆకుల శ్రీనివాస్, వాడ్రేవు లోవరాజు, వాసిరెడ్డి సత్యకుమార్, రాజేంద్రప్రసాద్, అప్పన్న, బాబి, శేఖర్ నూకరాజు, దూరం చిరంజీవి, కంట రవిశంకర్, దారపు సతీష్, సోనీ ఫ్లోరెన్స్, దారపు శిరీష, మిరియాల హైమావతి, బట్టు లీల, బండి సుజాత తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తీసుకోండి - ఉపాధి కల్పన గ్యారెంటీ

- ఎస్పై వెంకటేష్

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : శిక్షణ తీసుకుంటే ఉపాధి అవకాశాలు తప్పకుండా వస్తాయని వరరామచంద్రాపురం, ఇంచార్జీ, ఎస్పై వెంకటేష్ ,తెలిపారు. బుధవారం రేఖపల్లి సెంటర్లో ప్రచారంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పై వెంకటేష్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో"ప్రశాంతిఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో నిరుద్యోగ గిరిజన మహిళలకు టా,టా టెక్నాలజీ సంస్థ నందు ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఆయన వివరించారు.ఈ అవకాశాన్ని గిరిజన నిరుద్యోగ యువత ఉపయోగించు కోవాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కాకినాడ జేఎన్టీయూ 10వ స్నాతకోత్సవంకు విచ్చేసిన సందర్భంగా కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన హెలిపాడ్‌కు ఉదయం 10.10 నిమిషాలకు చేరుకున్నారు. హెలి ప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్, జాయింట్ కలెక్టర్ సీ.ప్రవీణ్ ఆదిత్య, స్థానిక శాసనసభ్యులు కురసాల కన్నబాబు, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ జీవీఆర్ప్రసాద్‌రాజు,రిజిస్ట్రర్ ఎల్.సుమలత, ఏపీఎస్సీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, చైతన్య విద్యాసంస్థల చైర్మన్ చైతన్యరాజు, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, జిల్లా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ.రామారావు, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్ తదితరులు స్వాగతం పలికినవారిలో ఉన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన స్నాతకోత్సవానికి బయలుదేరి వెళ్లారు.

శ్రీసత్యదేవుని హుండీల ఆదాయం 36 రోజులకు రూ.1,70,15,123లు

అన్నవరం,మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంలో హుండీల లెక్కింపు నిర్వహించగా సత్యదేవుని హుండి ఆదాయం రూ.1,70,15,123లు, యుఎస్ఎ డాలర్స్ 291, సింగపూర్ డాలర్స్ 26, కెనడా డాలర్స్ 50, కువైట్ దినార్ 01, యునైటెడ్ అరబ్ ఎమీరేట్స్ 30, నిప్పన్ గిన్కో యన్ 1000, సౌదీ అరేబియా రియల్స్ 212, బంగారం 40 గ్రాములు, వెండి కేజీ 120 గ్రాములు లభ్యమయ్యాయి. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి రామచంద్రమోహన్, చైర్మన్ ఐవి రోహిత్, పిఆర్‌వో మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, వ్రత పురోహితులు, అర్చకులు, నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ఏర్పాటులో నిధులు దుర్వినియోగం

- నగర పంచాయతీ సమావేశంలో సభ్యుల ఆగ్రహం

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ఏర్పాటు సామర్లకోటలో నిర్వహించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సభకు కార్యకర్తల తరలింపుకు సంబంధించిన నిధులు దుర్వినియోగం చేశారంటూ పలువురు సభ్యులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తపరిచారు. గొల్లప్రోలు నగర పంచాయతీ సమావేశం బుధవారం చైర్పర్సన్ గండేటి మంగతాయారు ఇన్చార్జి కమిషనర్ రాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఏజెండా లోని అంశాలను చదువుతుండగా 10 వార్డ్ కౌన్సిలర్ మొగలి దొరబాబు తాగునీటి సరఫరా చేసే కాంట్రాక్టర్ పాత వ్యక్తికే అప్పగించడంపై తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ గుల్ల సుబ్బయ్యతో పాటు మిగిలిన సభ్యులు వైసీపీ కౌన్సిలర్లు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తపరిచారు. జగనన్న కాలనీలో త్రాగు నీరు సరఫరా లేక పలువురు కాలనీవాసులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని అటువంటి సమయంలో తిరిగి పాత కాంట్రాక్టర్ కి ఎందుకు అప్పగించారని నగర పంచాయతీ అధికారులు సమాధానం చెప్పాలని నిలదీశారు. దీనిపై మేనేజర్ అయిన ఇంచార్జ్ కమిషనర్ రాంప్రసాద్ వివరణ ఇస్తూ దీనిపై ఏఈ ప్రభాకర్ రావు ఇస్తారని తెలపగా ప్రజా ప్రతినిధుల ఒత్తిడి మేరకే ఈ కాంట్రాక్టు అప్పగించవలసి వచ్చింది 18 వ వార్డు కౌన్సిలర్ గండేటి రాము తెలియపరిచాడు. కాగా ఇంచార్జ్ కమిషనర్ అంటున్నఏఈ టౌన్ ప్లానింగ్ కాళీ ఈ తదితర అధికారులు లేకుండా ఉద్దేశపూర్వకంగా అధికారులు సెలవు ఉండగా సమావేశం ఎందుకు ఏర్పాటు చేశారని కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పట్టణ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ శిబిరాల ఏర్పాట్లు లో అధికారులు ప్రభుత్వ సొమ్ములు స్వాహా చేశారని కౌన్సిలర్ గంట అప్పలస్వామి ఆరోపించారు. దీనిపై అధికారులు తప్పి0చుకునేవిధంగా విషయాన్ని దాటు వేయడానికి అధికారులు ప్రయత్నించిన కౌన్సిల్ సభ్యులు అన్ని వివరాలు సమావేశంలో చెప్పాల్సిందేనని పట్టుబట్టారు. దీనిపై చైర్మన్ భర్త గండే రాము సర్ది చెప్పే ప్రయత్నం కొనసాగించారు సభ్యులు పట్టుబట్టడంతో జగనన్న సభకు 5246 మందిని 53 ఆటోల్లో కార్యకర్తలను తరలించినట్లు నగర పంచాయతీ అధికారులు పేర్కొన్నారు. దీనిపై వైస్ చైర్మన్ తెడ్లపు అఖిల్ యా కౌన్సిలర్ గంటా అప్పల స్వామి మొగలి దొరబాబు దమ్మాల లక్ష్మి చెక్కపల్లి దివాణం బావి చెట్టి జ్ఞానేశ్వరి గొల్లపల్లి అచ్చమాంబ కోప్స్ మెంబర్ మొగలి జై బాబు ఆగ్రహం వ్యక్తపరిచారు. అలాగే ప్రతి సచివాలయ పరిధిలోనూ లక్షల రూపాయల చొప్పున చేపట్టిన పాటు హెల్త్ పనుల వివరాలు తెలపాలని అధికారులను కోరారు. దీనిపై ఎటువంటి సమాధానం చెప్పని నగర పంచాయతీ అధికారుల తీరుపై జగనన్న ఆరోగ్య సురక్షి నిధులు స్వాహా పై సమస్య సీఎం జగన్మోహన్ రెడ్డి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా చైర్పర్సన్ గండేటి మంగతాయారు సమావేశం ముగించి బయటకు వెళ్లి పోయారు. దీనిపై ఇదేమిటి అని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

ముక్కామల గ్రామంలో దోబీ ఘాట్ శంకుస్థాపన గ్రామ సచివాలయ ప్రారంభం

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంముక్కామల గ్రామంలో రజకుల కు సంబంధించిన రూ.10.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించు దోబీ ఘాట్ కు జనవరి 31వ తేదీ బుధవారం నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు .జి.శ్రీనివాస్ నాయుడు శంకుస్థాపన చేశారు అనంతరం గ్రామంలోరూ.43.60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ వార్డు సచివాలయ భవనాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు తో పాటు పెరవలి మండల ఎంపీపీ కార్చర్ల సీతారాం ప్రసాద్, వైస్ ఎంపీపీ వెంద్ర శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కేతత్రిమూర్తులు,గ్రామ ఎంపీటీసీ గండేపల్లి రామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు అరిగెల శ్రీనివాస్,రాష్ట్ర డైరెక్టర్ వైయస్సార్సీపి మండల అధ్యక్షులు వీరమల్ల సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు రేలంగి ఏసు, వివిధ గ్రామాల వైఎస్ఆర్సిపి పార్టీనాయకులు, కార్యకర్తలు,రజకుల సంఘ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

పి.గన్నవరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా విత్తనాల నాగ కిషోర్, కార్యదర్శిగా జె.రాంప్రసాద్, కోశాధికారిగా కోన సత్యనారాయణ (సత్తిబాబు) సహాయ కార్యదర్శిగా యాండ్ర శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులుగామాలే దుర్గాప్రసాద్, షేక్ దొరబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకోగా గౌరవ అధ్యక్షులుగా గూటం శ్రీనివాసరావు ను ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా వే%శీ%ద్ర శ్రీనివాస్ తాటికాయల ధనరాజు గుత్తుల ఏడుకొండలు పుచ్చకాయల అశోక్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గూటం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రజా సమస్యల పట్ల అవగాహన పెంచుకొని ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వారికి వారధిగా పని చేయాలన్నారు. పాత్రికేయులు మీడియా ప్రతినిధులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు తామరపల్లి రాజా కోట నవీన్ కుమార్ మట్టపర్తి రాజు బొరుసు నాని శృంగవరపు వెంకటరమణ పాల్గొన్నారు.

వైయస్సార్ సిద్ధం కార్యక్రమానికి తరలిరండి

- ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్చార్జి వరుపుల సుబ్బారావు

రౌతులపూడి, మేజర్‌న్యూస్ : సీఎం జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన ఈనెల మూడవ తేదీన ఏలూరులో జరుగు సిద్ధం కార్యక్రమానికి వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు అందరూ తరలి రావాలని వైఎస్ఆర్ సిపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి సుబ్బారావు పిలుపునిచ్చారు. రౌతులపూడి మండల కేంద్రంలో స్థానిక రైస్ మిల్ వద్ద మండల వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులతో ఆయన సమావేశం నిర్వహించారు.జగన్ మోహన్ రెడ్డి నాకు ఇచ్చిన అవకాశాన్ని నమ్మకాన్ని నిలబెట్టుకొని రానున్న ఎన్నికల్లో విజయం సాధించే దిశగా మీరందరూ కృషి చేయాలని ఆయన కోరారు.పాత,కొత్త మిత్రులు, అభిమానులతో కలిసి సమావేశం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు.ప్రజావాక్కుతోనే నాకు వైఎస్ఆర్ సిపి పార్టీ నుండి ప్రత్తిపాడుకు ఇంచార్జి పదవి దక్కిందని అన్నారు.సర్వేలో సహకరించిన ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గ ప్రజా సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.గ్రామాల్లో చిన్నపాటి సమస్యలు భేదాలు ఏమైనా ఉంటే సమన్వయంతో సరిచేసుకోవాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమములో జెడ్‌పిటిసి గొల్లుచిన్నదివాణం వాసిరెడ్డి జమీలు, వాసిరెడ్డి భాస్కర బాబు, బండారు ఏసుబాబు,గాది రాజబాబు,సర్నం శీను, సర్పంచ్ మిరియాల చిట్టిబాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

కొత్త ప్రభుత్వం కౌన్సిల్ వచ్చేవరకు టిడిఆర్ బాండ్లు రద్దు చేయాలి

– క్విడ్ ప్రోకో లబ్దికి కార్పోరేషన్‌ను ముంచడం తగదు – కాకినాడ పౌర సంక్షేమ సంఘం

కాకినాడ, మేజర్ న్యూస్ : కొత్త ప్రభుత్వం కొత్త కౌన్సిల్ ఏర్పాటు అయిన తరువాత కార్పోరేషన్ టిడిఆర్ బాండ్ల విషయమై నిర్ణయాలు వహించాలని పౌరసంక్షేమ సంఘం పేర్కొంది. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి కేటాయించడం ప్రజోపయోగం అన్నారు. స్థానిక కార్పోరేషన్ నష్టపోయే విధంగా నిర్ణయాలు వుండకూడదన్నారు. విధానాలు ఎటువంటివి అయినప్పటికీ క్విడ్ ప్రోకో తగదన్నారు. కార్పోరేషన్ కు చెందని భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా నెరపిన కుట్ర వెనుక భాగోతం వెలికి తీయాల్సిన అవసరం వుందన్నారు. సముద్ర తీరంలో పరిశ్రమలు వాటి అవసరాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చాల్సిన అంశాలను స్థానిక కార్పోరేషన్ నెత్తిన పెట్టడం క్షంతవ్యకరం కాదన్నారు. నిజాలు తేలేవరకు వాయిదా వేయాల్సిన బాధ్యత వుందన్నారు. లేకుంటే కార్పోరేషన్ ఆర్థిక సునామీలో కూరుకుపోయే ప్రమాదం వుందన్నారు. కొత్త ప్రభుత్వం కొత్త కౌన్సిల్ వచ్చే వరకు నిర్ణయాలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే బాధ్యతాయుత పౌరులు న్యాయస్థానాలను ఆశ్రయించడం తప్పదన్నారు.

చైర్ పర్సన్ కుటుంబానికి కాపు నేత ముద్రగడ పరామర్శ

సామర్లకోట, మేజర్న్యూస్ : సామర్లకోట మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి కుటుంభాన్ని కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం బుధవారం పరామర్శించారు. ఐదు రోజుల క్రితం చైర్ పర్సన్ అరుణ మామాగారైన గంగిరెడ్డి స్వామి నాయుడు మృతి చెందగా ఆ కుటుంబాన్ని ముద్రగడ సందర్శించి స్వామి నాయుడు మృతికి సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటం వద్ద నివాళి అర్పించి కొంత సమయం కుటుంభం సభ్యులతో గడిపి స్వామి నాయుడు సంతానమైన పట్టణ వైసీపీ నాయకులు గంగిరెడ్డి కృష్ణమూర్తి, ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ గంగిరెడ్డి బాలరామ్, గంగిరెడ్డి వెంకన్న ల కుటుంబాలకు సంతాపాన్ని తెలిపారు. అలాగే స్థానిక వీరభద్ర జ్యోతిష్య ఆలయ నిర్వాహకులు చీమలకొండ వీరభద్రప్రసాద్, భారత్ మాతా సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు, తెదేపా నాయకులు డా. గొరకపూడి చిన్నయ్య దొర, జెనసేన పట్టణ అధ్యక్షులు సరోజ వాసులు చైర్ పర్సన్ కుటుంబానికి సంతాపం తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు, గణేశుల రాంబాబు, గణేశుల లక్ష బాబు, నరిసే శివాజీ , గౌత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి,దుర్మార్గానికి కేరాఫ్ అడ్రస్‌గా వైసిపి ప్రభుత్వం

– రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో పాలన అస్తవ్యస్తమైందని రాష్ట్రంలో భయంకరమైన వాతావరణాన్ని సృష్టిస్తూ అన్ని వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ అవినీతికి,దుర్మార్గానికి కేరాఫ్ అడ్రస్ గా వైసిపి ప్రభుత్వం మారిందని టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాజమండ్రి ఎమ్మెల్యే గోరంట్ల నివాసం నందు నిర్వహించిన పాత్రికా సమావేశంలో గోరంట్ల మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ చట్టాన్ని, న్యాయాన్ని పట్టించుకోకుండా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దుర్మార్గానికి పాల్పడుతున్నాడని, తన అరాచకాన్ని ప్రశ్నిస్తే ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెడుతూ దాడులు చేస్తున్నారని,జగన్మోహన్ రెడ్డికి తన ఓటమి ఖరారు అయిందని ముందే తెలిసిందని దానివల్లే ఎమ్మెల్యేలను ఇష్టం వచ్చినట్లు స్థాన చలనం చేస్తున్నాడని ప్రజలు ఎమ్మెల్యేలను కాదు ముఖ్యమంత్రిని మార్చాలనుకుంటున్నారని గోరంట్ల అన్నారు. రాష్ట్రంలో బలహీన వర్గాల వారికి జగన్ తీవ్ర అన్యాయం చేశారని,తన ఎన్నికల పాదయాత్రలు నా ఎస్సీలు, నా ఎస్టీలు అని చెప్పిన జగన్ అధికారం చేపట్టాక సుమారు 27 దళిత పథకాలను రద్దు చేశారని,ఒక పక్క పెరిగిన నిత్యవసరాలతో ప్రజలు సతమతమవుతుంటే వైసీపీ నాయకులు

ఇసుక దోపిడీలో, మైనింగ్ మాఫియాలో తలమునకలయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక సుప్రీంకోర్టులో కూడా జగన్ ప్రభుత్వానికి చెంప దెబ్బ తగిలిందని చంద్రబాబు నాయుడు ముందస్తు బెయిల్ ను రద్దు చేయాలని వేసిన పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టి వేసిందని,అధికార గర్వంతో ప్రతిపక్షా నేతలపై తప్పుడు కేసులు పెట్టడం సరికాదని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు వైసిపి నాయకులు సిగ్గుపడాలని రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆలోచనలో మార్పు వచ్చిందని రాష్ట్రం బాగుండాలంటే, వారి పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి ప్రభుత్వం రావాలని వారు అనుకుంటున్నారని గోరంట్ల అన్నారు. ఇక రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో జరిగిన చంద్రబాబు నాయుడు రా కదిలి రా బహిరంగ సభకు వేలాదిమందిగా ప్రజలు తరలివచ్చారని, ఆ జనసంద్రోహాన్ని చూసి మతిభ్రమించి వైసిపి నాయకులు మాట్లాడుతున్నారని సభలో వైసీపీ నాయకుల కోసం చంద్రబాబు మాట్లాడిన మాటలు నిజం కాదా అని గోరంట్ల ప్రశ్నించారు. రాజమండ్రి నగరంలో అధికారులు సుందరీకరణ కోసం కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు పెడుతున్నారని కానీ వారికి రాజమండ్రి నగరంలో చాలా చోట్ల కాలవలు,రోడ్లు నిర్మించాలని వారికి గుర్తు రావడంలేదని, రాజమండ్రి ఎంపీ భరత్ తానే రాజమండ్రిని అభివృద్ధి చేశారని చెప్పుకుంటుంటే హాస్యాస్పదంగా ఉందని, ఎంపీగా మిగిలిన ఆరు నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి ఒక్క రాజమండ్రికే ఎంపీగా వ్యవహరిస్తున్నారని, అసలు రాజమండ్రి చరిత్ర ఎంపీ భరత్ కు తెలుసా అని ప్రశ్నించారు. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వంలో రాజమండ్రిలో ఏమి అభివృద్ధి చేసారో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏమి అభివృద్ధి చేశారో చర్చించే దమ్ము ఎంపీ భరత్ కు ఉందా అని గోరంట్ల సవాల్ విసిరారు. ఇక చెల్లిబోయిన వేణు, జక్కంపూడి రాజా ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియాలని రాజనగరం నియోజకవర్గంలో కొండలను, ఇసుకలను మాయం చేశారని, ఒక కొత్తగా వచ్చిన వారు ఓట్లు కోసం కులం పేరుతో మతం పేరుతో,ఓట్లు అడగడానికి వస్తున్నారని అలాంటి వారిని ప్రజలు నమ్మరని వారు తెలుసుకోవాలని గోరంట్ల అన్నారు.

రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేయాలి



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే ధ్యేయంగా ఇంటింటికి కాంగ్రెస్ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రత్తిపాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ఆంధ్రప్రదేశ్ కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ఉమ్మడి వెంకటరావు పిలుపునిచ్చారు. ఈ మార్గాన్ని మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పళ్లంరాజు ఆదేశానుసారం మరియు ఆంధ్రపదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రెసిడెంట్ వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంటింట కాంగ్రెస్ కార్యక్రమం నగర పంచాయతీ పరిధిలో ప్రముఖులు అయినటు వటి ఐ ఓ సి డీలర్ తాళ్లూరి గొల్లాజి రావు, శ్రీ సూర్య విద్య సంస్థల చైర్మన్ సత్యనారాయణ, వర్తక సంఘం నాయకులు ఊర వెంకటేశ్వరరావు మరియు ఇతర ఇతర కుటుంబ సభ్యులను కలుసుకుని కాంగ్రెస్ పార్టీ కి ఓటు వెయ్యాలని రాహుల్ గాంధీ గారిని ఈ దేశానికి ప్రధాని మంత్రిని చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ మోఏటి సూర్య ప్రకాష్ రావు,ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పోతబత్తుల పెదబాబు తదితరులు న్నారు.

బీహార్లో రాహుల్ గాంధీపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగా భావిస్తున్నాం

– కాంగ్రెస్ కమిటీమండల అధ్యక్షుడు అలీ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : భారత్ జూడో యాత్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పై బీహార్ రాష్ట్రంకతియార్ ప్రాంతంలో దుండగులు దాడి చేయడం హేయమైన చర్య అని ప్రజాస్వామ్యంపై దాడిగా భావిస్తున్నామని రాజవొమ్మంగి మండలం కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎస్.కె మహమ్మద్ అలీ అన్నారు. ఘటనకు బీహార్ బిజెపి ప్రభుత్వం బాధ్యత వహించాలని రాహుల్ గాంధీ పై దాడి చేసిన దుండగులను తక్షణమేఅరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తోడేళ్ళ గుంపు కి సింహం లాంటి రాహుల్ గాంధీ భయపడే ప్రసక్తే లేదని, భారత్ జూడో యాత్రకు ప్రజల నుండి అనూహ్య స్పందన రావడంతో బిజెపి ప్రభుత్వం చూసి ఓర్వలేక ఈ దాడి చేయించిందని ఆయన విమర్శించారు.

ఇంటి పన్నుల వసూళ్ళకు ప్రత్యేక కార్యాచరణ

– ఫిబ్రవరి నెలాఖరున వందశాతం వసూళ్ళు చేయాలి
– 'డిఎల్‌పిఓ' బాలామణి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఇంటి పన్నుల వసూళ్ళకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, పంచాయతీ సెక్రటరీలను ఆదేశించడం జరిగిందని, పెద్దాపురం డిఎల్‌పిఓ ఎం.బాలామణి తెలిపారు. ఆమె విలేఖరులతో మాట్లాడుతూ డిపిఓ భారతి సౌజన్య సూచనల మేరకు ఎప్పటికప్పుడు డివిజన్‌లోని 213 పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెద్దాపురం డివిజన్ పరిధిలోని 11 మండలాలలో గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి, కోటనందూరు, పెద్దాపురం, ప్రత్తిపాడు, రౌతుల పూడి, శంఖవరం, తొండంగి, తుని, ఏలేశ్వరం మండలాలలో ఇప్పటివరకు 41.96శాతం ఇంటి పన్నులు వసూళ్ళు అయ్యాయని, మిగతా పాతవి, కొత్తవి (ఇంటి పన్నులు) ఫిబ్రవరి నెలాఖరుకు వసూలు చేయాలని సంబంధిత ఇఓ & పిఆర్‌డిలను పంచాయతీ సెక్రటరీలను ఆదేశించినట్లు ఆమె తెలిపారు. పాత బకాయిలు 42.92శాతం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 41.63 శాతం వసూలు అయినట్లు ఆమె తెలిపారు. పన్నుల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాన్ని పంచాయతీ సెక్రటరీలు అధిగమించాలని ఆమె తెలిపారు. అలాగే పంచాయతీలలో పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె సూచించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు

పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక 3వ సచివాలయం పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డా.అనూషరాయ్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొని ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్యురాలు డా.అనూషరాయ్ మాట్లాడుతూ ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు 14 రకాల టెస్టులు నిర్వహించి, ఉచితంగా 150 రకాల మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని, కావున ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. డా.కార్తీక్ (జనరల్ సర్జన్), డా.సత్య లలిత అన్విత (గైనకాలజిస్ట్), పిఎంఓఎ మాధూరిలు ఈ శిబిరం నందు వైద్య సేవలు అందజేశారు. ఈ శిబిరంలో సుమారు 352 మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందజేయడం జరిగిందని, డా.అనూషరాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెచ్.వి.శివరత్నం, భుజంగరావు, కాటే జగపతిరాజు, ఫార్మసిస్ట్ విమల, సచివాలయ అడ్మిన్ మూర్తి, రమణమ్మ, బేబి, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడు వైయస్సార్ ఆసరా చెక్ పంపిణీ కార్యక్రమం

– మెప్మా సిఎంఎం భ్రమరాంబ

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘంలో వైయస్సార్ ఆసరా నమూనా చెక్ పంపిణీ కార్యక్రమం గురువారం మధ్యాహ్నం స్థానిక లూథరన్ హైస్కూల్ నందు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మీల అధ్యక్షతన నిర్వహించబడునని మెప్మా సిఎంఎం భ్రమరాంబ తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు పాల్గొననున్నారని, ఆయన చేతుల మీదుగా చెక్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడునని ఆమె తెలిపారు. పెద్దాపురం పురపాలక సంఘంలో 714 మహిళా సంఘాలకు గాను 6950 గ్రూప్ సభ్యులకు 5,59,65,187/– లు నాల్గవ విడత వైయస్సార్ ఆసరా నిధులు మంజూరు అయ్యాయని, సిఎంఎం తెలిపారు.

ప్రజల ఆరోగ్య కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష : దవులూరి

సామర్లకోట, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు మరియు వైసిపి సీనియర్ నాయకులు దవులూరి సుబ్బారావు పేర్కొన్నారు. సామర్లకోట బ్రౌన్ పేట్ సెంటర్ అంబేద్కర్ పార్క్ లో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాన్ని బుధవారం సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు ఇప్పటికే అనేక పథకాలను అందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి, తాజాగా ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గొప్ప మానతావాది ముఖ్యమంత్రి జగన్ అని ఆయన అన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రజలకు కావాల్సిన వైద్యం అందించటం జరుగుతుందని సుబ్బారావు పేర్కొన్నారు. అనంతరం వైద్య శిబిరం లో రోగులకు అందజేస్తున్న వైద్య సేవలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ,డాక్టర్లు,స్థానిక యువకులు పాల్గొన్నారు.

ఎంపీడీవో, తహసీల్దార్‌లకు ఘనంగా వీడ్కోలు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసిన ఎంపీడీవో శ్రీ లలిత, తహసీల్దార్ ఎస్ ఎల్ ఎన్ కుమారి ల సేవలను పలువురు వక్తలు కొనియాడారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు బదిలీపై వెళుతున్న ఎంపీడీవోడి శ్రీ లలిత, తహసీల్దార్ కుమారిలకు బుధవారం ఆయా సామర్లకోట ఎంపీడీవో కార్యాలయాల్లో ఘనంగా వీడ్కోలు సత్కార కార్యక్రమాలు నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన ఎంపీపీ సత్తిబాబు తదితరులు మాట్లాడుతూ ఎంపీడీవో గా గ్రామాల అభివృద్ధి తో పాటు సచివాలయాల నిర్మాణానికి , వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి శ్రీ లలిత చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. అలాగే రెవెన్యూ శాఖలో విధులను సక్రమైన పద్ధతిలో చేపట్టినకుమారి సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా వారిని దుస్సాలువాలు పూలమాలలు, జ్ఞాపికాలతో ఉద్యోగులు సిబ్బంది సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, విఆర్వో లు, సచివాలయాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పిఆర్డి కర్రి హరికృష్ణ సత్యారెడ్డి మంగతాయారు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ లు, మహిళా సర్పంచ్ మేడిశెట్టి సుగుణమ్మ, వైసీపీ జిల్లా కార్యదర్శి దొరబాబు, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు వై శ్రీహరి, కాంట్రాక్టర్ అమజాల దొరబాబు తదితరులు అధికారులను అభినందించారు.

ఆదిత్యలో మెగా రక్తదాన శిబిరం

– విద్యార్థులలో సమాజం పట్ల బాధ్యత కలిగించేందుకు ఆదిత్య కృషి
– డా.నల్లమిల్లి సుగుణ రెడ్డి

గండేపల్లి, మేజర్న్యూస్ : ఆదిత్య విద్యా ప్రాంగణం సూరంపాలెం నందు మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా. ఎన్.సుగుణ రెడ్డి,క్యాంపస్ డైరెక్టర్ డాఎంశ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో డా.సుగుణ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఆదిత్య వ్యవస్థాపక సభ్యులు, ఆదిత్య విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ నల్లమిల్లి లక్ష్మీరాజ్యం జన్మదినం (ఆదిత్య వ్యవస్థాపక దినోత్సవం–ఫౌండర్స్–డే)సందర్భంగాఈ రక్తదాన శిబిరాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుంది. దీనికి యాజమాన్యం, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సంవత్సరం కూడా 1251 మంది సిబ్బంది మరియు విద్యార్థులు ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేయడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థులలో సమాజ సేవా భావం కలిగించేందుకు ప్రతీ సంవత్సరం విద్యార్థులచే ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాలలో గల ప్రముఖ బ్లడ్ బ్యాంక్ కాకినాడ, రాజమండ్రి, రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు కాకినాడ లోని సిద్ధార్థ వాలంటరీ బ్లడ్ బ్యాంకు, రోటరీ, ఇండియన్ రెడ్ క్రాస్, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకు, మరియు రాజమండ్రి లోని విజయశ్రీ, వై.ఎస్.ఆర్. జక్కంపూడి రామ్మోహన్ రావు బ్లడ్ బ్యాంకు రాజమండ్రి,రోటరీ బ్లడ్ బ్యాంకు పెద్దాపురం వారు రక్తాన్ని సేకరించటం జరిగింది సుగుణ రెడ్డి తెలియజేశారు. రక్తదానాన్ని సిబ్బంది మరియు విద్యార్థులందరూ ఒక అలవాటుగా మార్చాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రక్త దానం మహాదానం, వివిధ సందర్భాలలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేక మంది జీవితాలను కాపాడటానికి మరియు వారి కుటుంబాల్లో వెలుగులు నింపటానికి తోడ్పడే ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరు అభినందనీయులని డా. సుగుణ రెడ్డి తెలియజేశారు. 2018 వ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఒకే రోజులో అత్యధిక యూనిట్ల రక్తదానం చేసిన సందర్భంగా ఆదిత్య సంస్థ అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది మరియు రాబోవు రోజులలో ఆదిత్య ఒక రక్తనిధి ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా యజమాన్యం ఏర్పాటుచేసిన వివిధ సౌకర్యాల పట్ల బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్స్ డా.ఎం.శ్రీనివాస్ రెడ్డి, డా.డోలా సంజయ్,డా.ఆదిరెడ్డి రమేష్,డా.కె.రవిశంకర్,డా.డి.సతీష్ కుమార్,డా.సంజయ్ ,ఎస్.టి.వి.ఎస్.కుమార్, డా.రమాశ్రీ,వివిధ బ్లడ్ బ్యాంక్ ల ప్రతినిధులు డాక్టర్లు మరియు వివిధ విభాగాధిపతులు, ఎన్.ఎస్.ఎస్.కో.ఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.

మామిడాడలో 150మంది దళితులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో వైసీపీకి రాజీనామా టిడిపిలో చేరిక

– పార్టీలోకి సాదరంగా స్వాగతించిన జ్యోతుల నెహ్రూ

జగంపేట, మేజర్ న్యూస్ : మామిడాడ గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన దళితులు, దళిత మహిళలు 150 మంది వైసిపికి రాజీనామా చేసి రాష్ట్ర తెలుగుదేశం ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ టిడిపి కండువాలు వేసిన జ్యోతుల నెహ్రూ. ముందుగా అంబేద్కర్ కాలనీలో చీరలపై నడిపించి నెహ్రూ కు ఘన స్వాగతం అందించిన దళితులు, దళిత మహిళలు అనంతరం రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంక్షేమ ప్రభుత్వానికి ప్రతి ఓట్లు వేసి గెలిపించాలని చంద్రబాబు ఇప్పుడు ఇచ్చే పథకాలతో పాటు సూపర్ సిక్స్ పథకాలు కూడా ఇవ్వడం జరుగుతుందని అన్ని రకాలుగా రాష్ట్ర ప్రజలను మోసం చేసిన జగన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలని ఉన్నారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు, ఇంటింటికీ మంచినీరు పథకం, మహిళలకు ఉచిత బస్సు, అదేవిధంగా యువగళంనిధి ద్వారా నిరుద్యోగ భృతి ఏడాదికి మూడు వేల రూపాయలు అందించే వివరాలను, అన్నదాత పథకం కింద రైతులకు ఏడాదికి ఇచ్చే 20వేల రూపాయలను అందిస్తుందన్నారు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీలకు ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా బీసీ చట్టాన్ని రూపొందించి బీసీలకు ప్రత్యేక చట్టం ద్వారా తెదేపా ప్రభుత్వం బీసీలకు అండగా నిలబడుతుందనిఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, ఎంపీటీసీ వేగి రామకృష్ణ ,బస్వా చిన్న బాబు, కుంచే తాతాజీ దాపర్తి సీతారామయ్య, బద్ది సురేష్, పెంటకోట సత్యనారాయణ, బొడ్డేటి సుమన్, దేశెట్టి శ్రీను, దేవర కృష్ణ, దెయ్యాల పార్వతి, సుందరపు నాగు, రాజమహేంద్రవరపు బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

– కమిషనర్ నాగనరసింహారావు

కాకినాడ, మేజర్ న్యూస్ : విధి నిర్వహణలో అందించిన మెరుగైన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్.నాగనరసింహారావు పేర్కొన్నారు. కార్పొరేషన్‌లో 40ఏళ్ళ పాటు అటెండర్‌గా సేవలందించి బుధవారం పదవీ విరమణ చేసిన అల్లం సత్యప్రసాద్, మెప్మా విభాగంలో సూపరింటెండెంట్‌గా పనిచేసిన జి.సుబ్రహ్మణ్యంలను కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలపాటు ఇక్కడే పనిచేసి పదవీ విరమణ చేసే క్రమంలో ఏ ఒక్కరిని నొప్పించకుండా బాధ్యతలు కొనసాగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వీరిద్దరినీ కమిషనర్ నాగనరసింహారావు, వివిధ విభాగాధిపతులు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్యకుమారి, కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, స్మార్ట్‌సిటీ ఎస్ఈ ఎం.వెంకట్రావు, ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీచరణ్, డిసీపీ హరిదాసు, ఏసీపీ నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్ ఈఈ మాధవీ, ఏవో శిరీష్, పలువురు డిఈలు, ఏఈలు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

గురుభక్తి చాటుకున్న విద్యార్థులు

**– స్కూల్ హెచ్